29. తమను దర్శించవచ్చిన భక్తులకు బాబావారు దక్షిణ ఇచ్చి పంపేవారు. వారి వారి ఇష్టదైవం వలెనే దర్శన భాగ్యము కలిగించారు. శివ, రామ, కృష్ణ, మారుత్యాది రూపములుగా దర్శన భాగ్యము కలిగించేవారు. వారికి అసాధ్యమైనది ఏదీ లేదు. ప్రపంచమందంతా, వారు నెరవేర్చని పని లేదు. పరీక్షలో తప్పిపోయే భక్తుని కూడ బాబా వారి దయతో ప్యాసయినవారు కలరు. నీవు తప్పక కృతార్థుడవు కాగలవు.

29. बाबा केलिए असाध्य वस्तु कोई नहीं रहती। इस लोक में कोई काम हो उनसे बन सकता है। अपनी परीक्षा में अनुत्तीर्ण होनेवाला कोई छात्र बाबा की दया पाकर उत्तीर्ण हो जाता है। ऐसे बाबा में तुम अपनी इच्छा के अनुसार ईश्वर का साक्षात्कार कर सकते हो।

29. Whoever comes to Baba with devotional mind, Baba gives him some reward and causes to be sent away. Baba gives darsan to such devotees as they get from their other God forms like Sri Rama, Sri Krishna etc. Sai Baba undoubtedly is the omnipotent. There are no words impossibility and impracticability in his dictionary. Really there is no work which can not be done by Sai Baba.

30. హేమాద్రిపంతు గత జన్మలో చేసిన పుణ్యము వలననే బాబావారు వారిచే తన చరిత్ర వ్రాయించుకొనిరి. ఎవరయితే సాయి లీలామృతము వ్రాసెదరో వారికి అమృతము లభించును. యోగిని దర్శించవలెనన్న కోరిక మీకు బలముగా వున్న యెడల ఆ యోగియే మీ వద్దకు వచ్చి దర్శనమిస్తారు. దీనికి భగవంతుడు కూడ మీకు సహాయపడతారు.

30. साईनाथ की जीवनी पर जो कलम पकडता है, वह सचमुच धन्य है। बाबा के दिव्य जीवन का इतिहास लिखकर भक्त अपने जीवन के दावानल से बच सकता है। हेमाद्रिपंत जो कि बाबा का अनन्य भक्त था, बाबा का लीलामृत रचकर अमृत पाने का अधिकारी बना। यह बाबा की भक्त वत्सलता रही।

30. Due to his meritorious life career in previous birth, Hemadripant, in this birth, was able to write the history of Baba's life. Indispensably whoever writes the sacred history of Baba's life, really he gets Ambrosia (Amrit) by which man becomes imperishable. You also try to maintain Baba's figure in your mind, you will certainly be helped by Baba.

ఐదవ రోజు పారాయణ - సోమవారము

31. ఎవరైతే బాబావారు షిరిడీలోనే వున్నారనుకొంటున్నారో, వారు బాబాని సరిగా అర్ధము చేసుకోలేదన్న మాట. వారు విశ్వవ్యాపి. వారి స్వరూపము అన్నిట్లోను, అన్ని చోట్ల, వారు నిండియున్నారు. వారికిష్టమైన వారిని షిరిడీ రప్పించుకొని, వారిని తమ వద్ద వుంచుకొని, ఆశీర్వదించి, వారికి ఇష్టమైన మత గ్రంథాన్ని చదవమనేవారు. ఈ విధముగా వారికి సద్గతి చూపేవారు. మీరు గురు చరిత్ర పారాయణ చేయండి. మీ కోరిక సిద్ధిస్తుంది.

31. बाबा सर्व व्यापी, सर्व शक्तिवान है। वे शिर्डी तक ही सीमित नहीं, सर्वत्र विद्यमान रहते हैं। वे भक्तों को अपने प्रभाव में लेकर उनको आदर्श जीवन की शिक्षा देते हैं, उत्तम ग्रन्थों का अध्ययन करने की मंत्रणा देते हैं। तुम बाबा की जीवनी पढ कर धन्य बनो।

31. Sri Sai Baba is really the omnipresent, all-pervading, pre-eminent, and superior to all others. He is not an ordinary person at all. His personality is universal. They do not exactly understand the paramount Lord Baba who think that Baba lives only in Sirdigav. He can help the devotees at any where, at any way and at any time. Read his history and know the facts.

32. ఎవరైతే గురువుని నమ్మి బ్రహ్మ జ్ఞానము కొరకు వెదకెదరో వారి దగ్గరకు గురువే వచ్చి బ్రహ్మజ్ఞానము కలుగచేయును. మనము కూడా పూర్తిగా నమ్మిన శ్రీ సాయిబాబావారు వచ్చి మనకు బ్రహ్మజ్ఞానమును కలుగచేతురు. గురువే దైవము. మనము గురువునందే మనస్సును లగ్నము చేయవలయును. కోరినది లభిస్తుంది.

32. इस लोक में ब्रह्म ज्ञान पाने की लालसा रखनेवाले गुरुओं की खोज में निकलते हैं। उदार संपन्न गुरु तो स्वत: शिष्य के यहाँ आकर उसकी कामना को पूरा करता है। तुम बाबा को मन में रखो तो स्वत: तुम्हें ब्रह्मज्ञान की प्रेरणा मिल भी सकती है।

32. Who wish to have divine knoweldge vigorously, directly the teacher (guru) will come to the disciple and edify him. Sai Baba was edified by a preacher on this didactic method. In a similar manner we with deep sense of getting wisdom, can be edified by bountiful didactic Sai Baba. Try to achieve it.

33. శ్రీ సాయిబాబా వారు మశీదులో నిత్యము ధునిని వెలిగించి, అగ్నిని తన గురురూపముగా పూజించేవారు. దాని నుంచి వచ్చిన విభూతిని భక్తులకు ప్రసాదంగా యిచ్చేవారు. రోగులు విభూతిని మందుగా వాడి ఆరోగ్యమును పొందియుండిరి. ఆ ఊధి దివ్యమైన ఔషధముగా పని చేసేది. తన భక్తులకు తామే స్వయంగా విభూతిని పంపేవారు. దానితోనే సమస్త వ్యాధులను నయం చేసేవారు. ఇప్పటికీ చేస్తున్నారు. వూధిని స్వీకరించండి. మీ ఆరోగ్యము చక్కబడుతుంది.

33. साईबाबा यज्ञ के आदर्श पर मसजिद में अग्नि की पूजा करते थे। उस यज्ञ से प्राप्त भस्म का मूल्य अनुपम है। वह भस्म प्राणियों की आधियों और व्याधियों को दूर करता है। उसके विनियोग से पापी जन पापों से मुक्त हो जाते हैं। वह भस्म जिसे विभूदि कहते है, ज्ञान और जेवर का प्रतीक है।

33. Sai Baba used to light spiritual fire daily named Dhuni at mosque of Sirdi. He used to worship the fire conceiving it his Guru. The ash, the residual part of Dhuni called Vibhudi was given as prasad to the devotees, which was to be used as medicine. Devotees could cure their diseases well by that vibhudi. Even now at Sirdi the religious tradition is being held successfully.

34. విభూది నుండి సర్వ రోగములు నయమయ్యేవి. ప్లేగు, క్యాన్సరులాంటి భయంకర వ్యాధులు కూడా తగ్గేవి. అదియే శ్రీ సాయిబాబా వారి గొప్పదనము. వారి చేతితో యిచ్చిన విభూది, దివ్య ఔషధంగా పని చేసేది. నీవు కూడ ప్రతి దినము ఊదిని మందుగా వాడుము. రోగ విముక్తడవగుము.

34. साईबाबा संकल्प मात्र से भक्तों को निरोगी बना डालते थे। रोगी और दुखी बाबा का हस्त स्पर्श पाकर चंगे हो जाते थे, और प्रसन्नता हासिल करते थे। बाबा के हाथ से दिया भस्म रोगों पर बेजोड ओषधि बन काम करता था। हाँ, बाबा का बैठक खाना एक अजीब दवाखाना ही है।

34. Vibhudi given by Baba with his own hands, was to be used as Panacea, the universal remedy by which terrible diseases like Cancer, Plague etc. were surprisingly cured. It was possible at all by Baba's self commanding saintly personality. You also try to get Vibhudi from Sirdi and use it as remedy for the diseases.

35. బాబా యిష్టానుసారము కొందరి నుండి మాత్రమే దక్షిణ స్వీకరించేవారు. ఆయన అపాయములోనున్న పిచ్చుకను రక్షించినారు. తనను పరీక్షించ వచ్చిన భక్తుని యిష్ట ప్రకారము గింజలు లేని ద్రాక్షపళ్ళు ఇచ్చి వానిని సరిచేసినారు. మనకున్న ధనమును ఇతరులకు పంచి వారి కష్టములలో ఆదుకొనవలయును. పేదలను ఆదుకొనవలయును. మానవ సేవే మాధవ సేవయగును అదే బాబావారి అభీష్టము. తోచిన సాయం చేయుము. మేలగును.

35. बाबा गुरुदक्षिणा वसूल नहीं करते थे, स्वीकार करते थे। वह भी अपने इच्छानुसार निर्दिष्ट व्यक्तियों से ही भेंट के रुप में वह दक्षिणा लेते थे और उसे पशु–पक्षी, कीडे मकोडे, आदि अल्प प्राणियों को खिलाते थे। बाबा की दान निरति हमारे लिए आदर्श है।

35. Baba willingly used to accept the rewards from only some devotees, not from all. It was his own manner. Really he was mainly a Philospher, he lived only in search of the highest truth. He loved not only Human Beings, but all the creatures. He was of miraculous personality. In his life somany miracles were held. He always said to his devotees that they may do some social service in their life by helping the poor. Because in his view, the human service is always equal to divine service.

36. శ్రీ సాయిబాబావారు సర్వాంతర్యామి. భక్తుడు మొక్కుకొని, తీర్చకుండా వున్న దానిని దక్షిణగా వసూలు చేసేవారు. ఈ విధముగా వారి మ్రొక్కును గుర్తు చేసేవారు. భక్తుని కలలో సాయిబాబావారు కనిపించి వారిని షిరిడీ వచ్చేటట్లుగా చేసేవారు. షిరిడీ ప్రజలు ఎంతో పుణ్యాత్ములు. షిర్డి గొప్ప పుణ్యక్షేత్రము. నీవు కూడ ఒకసారి షిర్డీ దర్శించుము. నీకు శుభమగును.

36. शिर्डी गाँव बाबा का आवास था। कुछ भक्तों को बाबा स्वप्न में दर्शन देकर उनको इसकी आवश्यकता सुझाते थे कि वे शिर्डी क्षेत्र की यात्रा करें। शिर्डी इस देश की एक प्रमुख पुराण स्थली है, दिव्य क्षेत्र है। तुम भी एक दफा शिर्डी दर्शन करो तो तुम्हारी भलाई होगी।

36. A devotee promises to offer something to God after the fulfilment of his desire. But sometimes even after fulfilment of the certain desire he forgets to make the promise of worshipping or offering some thing to the Deity. Then Sai Baba comes into a dream of such devotee, and causes to remember him to fulfil the solemn pledge or the vow. By this manner Sai Baba saved the devotees from their sins of oversight or negligence.

37. శ్రీ సాయిబాబా ఎల్లప్పుడు ఆత్మానుసంధానములో మునిగియుండేవారు. వారు అస్ఖలిత బ్రహ్మచర్యము నవలంబించినవారు. స్త్రీలను తల్లులుగాను, అక్క చెల్లెండ్రుగాను భావించేవారు. ఒకరోజు ద్వారకామాయి మశీదునందు, మరొక రోజు చావడియందు నిద్రించేవారు. వారి ఇష్టానుసారము చావడి వుత్సవము వైభవముగా జరిగేది. ఈనాటికీ జరుగుతున్నది. ఇది ఎంతో ఆనందమైనది. నీవు కూడ చావడి ఉత్సవములో పాల్గొనవలసినది. ఇవి అర్థము చేసుకొని ఆచరించి ఫలితము పొందుము.

37. बाबा निष्कलंक और निर्लिप्त सादा जीवन व्यतीत करते थे। वे परम निष्ठावान ब्रह्मज्ञानी एवं आजीवन ब्रह्म जिज्ञासू और अनन्य ब्रह्मचर्य के उपासक रहे । भोगों से और रोगों से मुक्त उनकी योगनिष्ठा देखने लायक रहती थी। शिर्डी के द्वाराकामाई में बाबा जहाँ खाते, पीते, लेटते, सोते, बैठते और बातें करते थे, वह जगह भक्तों केलिए दर्शनीय यात्रा स्थल बन चुकी है। आज भी वहाँ भक्तजन समाविष्ठ होकर संस्मरणोत्सव मनाया करते हैं।

37. Sai Baba was always engaged in search of absolute truth. He was a fond of spotless celibacy (Bachelorship), He used to esteem (regard) the women conceiving them as mothers and sisters. He used to sleep simply at Dwarakamai in mosque and in audience hall alternately. In those days on his consent and attendance there were held some public celebrations on high scale at the Hall of audience. Those are still continued with splendour. The sacred Dwarakamai is really worthwhile to be seen for a devotee.



ఆరవ రోజు పారాయణ - మంగళవారము

38. బాబాగార్కి అన్నదానమంటే మహా ఇష్టము. ఎవరైతే పేదలకు అన్నదానం చేస్తారో వారి మీద బాబాకు మిక్కిలి మక్కువ. కనుక మానవసేవే మాధవుని సేవగా భావించేవారు. కనుక నీవు తినేముందు ఆకలిగొన్న వారి ఆకలిని తీర్చి, నీవు తిన్న బాబాగారి దృష్టి నీ మీద ప్రసరించును. బాబాగారు కూడ అన్నము వండి అందరికి భిక్ష పంచెడివారు. పలావు కూడ స్వయంగా వండి వడ్డించేవారు. అన్ని పనులను స్వయంగా తనే చేసేవారు. బాబావారికి పేదలకు అన్నదానము చేసే వారంటే మహా యిష్టం. మీరు కూడ అన్నదానం చేయండి. మేలవుతుంది.

38. बाबा भूखों का सदा कुछ खिलाने में आनंद पाते थे। अपने हाथों से पका कर वे औरों को भोजन देना पसंद करते थे। उनकी हष्टि में ईश्वर की पूजा का मतलब मनुष्य को सहायता देना ही है। वे कहते थे, तुम अन्न के समने बेठते वक्त अन्नार्तों को अन्नदान करना मनुष्य का आदर्श है। तुम अन्न दान देकर आदर्शवान बनो।

38. Sai Baba loved charitable and bountiful persons. He liked very much the grant of food. He used to say that we should give some food to the Poor, the starving people before we go to eat. Baba, at sirdi, was giving sufficient food to the poor having prepared it by himself. All the works concerned to food-preparation, were held by him. To give bread to the needy men is mostly interesting duty of Sai Baba.

39. శ్రీ సాయిబాబా వార్కి అన్ని భాషలు వచ్చును. అన్ని భాషలలో, వారి వారి భాషలోనే మాట్లాడేవారు. సంస్కృత భాష కూడ బాబాకు వచ్చును. భగవద్గీత శ్లోకానికి ఎంతో విశిష్టమైన అర్థాన్ని బాబా, నానాకు చెప్పారు. శిష్యుడు తనువూ, మనస్సు గురువునకు సమర్పించి వారి అనుగ్రహంతో ఉపదేశాన్ని పొందవలెను. బూటీ చేత నిర్మించిన మురళీధరుని మందిరమందు బాబావారు నివసిస్తానని చెప్పారు. విద్యా గర్వము వదలి, గురు శుశ్రూష చేసి అసలైన జ్ఞానాన్ని పొందవలసినది.

39. बाबा कई भाषाएँ जान ते थे। शिरडी आनेवाले साई भक्तों से बाबा उनकी ही भाषाओं में बातें करते थे। बाबा गीताग्रंथ के अंतर्गत संस्कृत भाषा के क्लिष्ट शब्दों के अर्थ सुनाते थे। जिज्ञासू भक्त बाबा की भाषा में गीता के श्लोकों की व्याख्या पाते थे। हम श्रद्धा से अपने तन-मन-धन बाबा की चरणों पर रख आत्म ज्ञान लाभ करें।

39. Sai Baba was able to know all the languages. He used to speak in that language which was known to his devotees. Sanskrit language was also nicely known to him. Baba used to explain elarly the stanzas of Bhagavat Geeta in Sanskrit. Baba use to say that any person puts the God in his mind and heart, The God will preserve him in his mind. Such devotees can be closed to Sai Baba.

40. నన్ను ఎల్లప్పుడూ గుర్తుంచుకున్న వారిని నేను ఎప్పుడూ మరువను అని, బాబా చెప్తుండేవారు. వారు అనేక రూపాలతో భక్తుల యిండ్లకు వచ్చి సకాలములో వారు సమర్పించదలచినవి, స్వీకరించి వారిని ఆశీర్వదించేవారు. బాబాను గుర్తుంచుకొని ఇంటికి వచ్చిన వారిని ఆదరించి, గౌరవించుము. అందరిని బాబావలె భావించి పూజింపుము.

40. बाबा का स्मरण और सेवा करनेवालों को बाबा कभी नहीं भूलते। वे अनेक रुपों में, अनेक दशाओं में भक्तों के घर स्वयं आकर उनसे भिक्षा ग्रहण करते थे, उनको आशीर्वाद देते थे। उन लोगों पर बाबा की दया सदा रहती थी। याचक बन तुम्हारे घर आने वाले बाबा को पहचान लो, दर्शन भाग्य प्राप्त करो।

40. Baba said, "Whoever mindfully meditate me, I never forget him. I shall always be thinking of his welfare." Baba himself used to come to devotees' houses and take the offers from them, what they wish to give. Thus they were blessed by Baba. You also should respect the guests at your home on the name of Sai Baba.

41. బాబావార్కి, జరిగినవి, జరుగబోయేవి ముందుగా తెలియుచుండేవి. బాబావారు భక్తులను జ్ఞానేశ్వరి చదవమని చెప్పి చదివించేవారు. బాబావారు అందరి మనస్సులోనిది గ్రహించి. వారి కోరికలు తీరటానికి ఏవి వుపయోగించునో వాటిని చదివించేవారు.

41. बाबा अपूर्व कालज्ञानी थे। वे प्रत्यक्ष के साथ साथ परोक्ष वस्तु का ज्ञान रखते थे। वे परोक्ष सत्ता की विचित्र अनुभूति रखते थे। वे बीते विषयों के साथ आगामी विषयों की जानकारी भी देते थे। इसलिए बाबा भक्तों के मन ताड कर उनकी मुरादे पूर्ण करते थे। बाबा संत ज्ञानेश्वर कृत गीता ग्रन्थ पढना पसंद करते थे।

41. Baba knows all the events of Past, Present and Future. He used to propose and hint the devotees to read Jnaneswari Geeta. He knows well the inclination of devotees' mind and accordingly suggest them.

42. 1918 సంవత్సరము విజయదశమి మంగళవారం మధ్యాహ్నం గం॥ 2-30 ని॥లకు బాబా తనువును చాలించారు. తాత్యా కోతేపాటిలు వారిని రక్షించి వారికి బదులు బాబావారు సమాధి చెందారు. లక్ష్మీ బాయి షిండేకు నవవిధ భక్తి మార్గ సూచనగా తొమ్మిది రూపాయలు దానముగా ఇచ్చినారు. మరణ సమయంలో చేయవలసిన దానాన్ని గుర్తు చేస్తూ!

42. 1918 ई. विजयदशमी के पर्व दिन, मंगलवार के दुपहर के ढाई बाजे बाब का देहान्त हुआ। तात्याकोते पाटिल के प्राण बचाने का प्रयोजन लेकर बाबा ने स्वयं अपनी समाधि ग्रहण की। याद रखने की बात है कि बाबा ने आखिर कार हमको दान का मूल्य बताने केलिए लक्ष्मीबाई षिंडे को नौ रुपये दान में दिये थे। वास्तव में बाबा का वह अंतिम दान नवधा भक्ति का प्रतीक भी समझा जाता है।

42. Baba during the year 1918, on the auspicious day of Vijayadasami, on Tuesday at 2-30 p.m. has taken his last breath. He ceased his living on earth for the sake of saving the life of Tatya Kote Patil. He gave nine Rupees to Lakshmi Bai Shinde as an instruction of Navadha Bhakti Marg. It was last example to his bountiful benevolence.

43. ఒక కుక్క ఆకలి తీర్చుట తన ఆకలి తీర్చినట్లగునని, అన్ని జీవులయందు నన్ను చూడండి, నేను సర్వవ్యాపిని, అంతటా నన్ను దర్శించండి. అంటూ భాయిజా భాయి వడిలో తలవాల్చి బాబా తన శరీరము విడచిరి. భాయిజా ఎంతో అదృష్టవంతుడు.

43. मैं सर्वव्यापी हूँ। मैं सबकुछ जानता हूँ। तुम समस्त प्राणियों में मेरा अस्तित्व देख लो। एक जानवर अथवा एक पक्षी को तो खुराक देकर तुम मेरी भूख मिटा सकते हो मैं सर्वस्व एवं सर्वत्र हूँ- ये वचन बाबा के हैं। शरीर त्याग के समय अंत में बाबा भाईजाभाई की गोद में सिर रख ये बातें करते गये। भाईजाभाई कितना भग्यवान था !

43. A devotee Bhaija was a great fortunate person. Because Baba being in his lap passed away to eternal peace uttering that he was omnipresent and he would see him in all terrestrial Beings. You should have to treat them all equally.

44. రామ విజయమనే గ్రంథము చదివించుకొన్నారు. బాబా ఆఖరి వరకు శుద్ధ చైతన్యముతోనున్నారు. బాబా బూటీవాడాలోకి తీసుకొని వెళ్ళి తనను సమాధి చేయమన్నారు. బాబాయే మన మురళీధరుడు.

44. बाबा अपने जीवन के अंतिम क्षण तक पूरे होश में रहे। जीवन यात्रा के उस आखिरी मंजिल में उन्होंने रामविजय नामक महत्व ग्रन्थ पढवाकर सुना था। उन्होंने बूटीवाडा में अपने मृतक शरीर का दहन संस्कार करने की अंतिम इच्छा प्रकट की थी। बाबा धन्य हुए।

44. Baba is really our Muralidhar Sri Krishna. He has been fully conscious upto the end. He has been causing to be read Rama Vijayam. Lastly he wished, his funeral rites (Burial) should be held at Bootivada.

ఏడవ రోజు పారాయణ - బుధవారము

45. ఆత్మశుద్ధితో పూజ, భజన, ధ్యానము, ప్రతి ఒక్కరూ చేయవలెను. ఐహిక సుఖములను విడనాడి గురువునందే నిరంతరము మనస్సును లగ్నము చేయవలెను. అప్పుడు మనము కూడా బాబా వారిలో ఐక్యమవుదుము. శాశ్వత సుఖమును పొందగలము.

45. भक्तों को चाहिए कि वे श्रद्धा से , लगन से, विश्वास से, मन से, बाबा का ध्यान करें, बाबा की पूजा करें और बाबा का भजन करें, तद्वारा सुखदायक जीवन प्राप्त करें, शाश्वत आनंद लाभ करें। वही भक्तों केलिए शक्ति, भक्ति, मुक्ति, एवं सब कुछ है।

45. Every one of us should mindly worship the Deity. We should faithfully meditate and pray the God. Having deserved worldly comforts we should concentrate on our master Baba with dedicated mind on his feet. Then we shall be one with Sai Baba. We will be deserved for eternal pleasure.

46. గురువునకు సర్వస్యశరణాగతి చేయవలెను. శ్రీసాయిబాబా తన శిష్యుని వెంటే వుండి వానికి కావలసిన అవసరములు తీర్చును. బాబా పలుకులు, సత్యములు సాధువులయందు, పశుపక్ష్యాదుల యందు కూడా వారు ప్రేమతో వుండేవారు.

46. हरेक शिष्य को अपने गुरु साईबाबा के चरणों पर अपना सर्वस्व न्योछावर कर देना चाहिए। दयालू बनकर जीवन के कदम कदम पर बाबा उस शिष्य के साथ रहकर उसकी मुरादें पूरी करते हैं। उनकी रक्षा का भार अपने ऊपर लेते हैं। यही बाबा की शिष्यानुरक्ति है।

46. You should surrender to Guru Baba. Baba fulfils all the needs of his disciples being besides them. Baba was very kind and gentle to not only his desciples, but also to all including other creatures.

47. యోగులలో ఉత్తమమైన యోగి శ్రీసాయిబాబాగారు. వారి పాదరేణువులు మిక్కిలి శక్తివంతములు. ప్రతి ఒక్కరూ శ్రీసాయి పాదాలను ఆశ్రయించండి. మీకు సకల శుభములు కలుగుతాయి. పాము నోటినుండి కప్పను కాపాడి ఇద్దరి విరోధ కారణములు తెలియజేసి వారిద్దరిని మందలించి మంచి మార్గమునకు మరల్చి వారిని ఆశీర్వదించినారు. బాబా సర్వాంతర్యామి. పూర్వజన్మల విషయజ్ఞానము కలవారు. అనవసరమైన కలహాలు మానండి, మీకు మేలగును.

47. बाबा पूर्ण योगी सिद्ध पुरुष हैं। उनका पवित्र जीवन हमारेलिए अनुगमन के योग्य है। उनके पवित्र चरणों की धूलि भक्त जनों की ग्लानियों और म्लानियों को दूर करती है। वे तो भक्तों के स्वभाव और आचरण जानकर उन्हें जीवन के ठीक रास्ते पर ला खडा रकते हैं।

47. Sai Baba was greatest yogi. He was superior to all yogis. His personality is powerful. He is omnipotent and omniscient. He has omnisense of previous human births. You come out of mutual disputes and displeasures. Take refuge of Baba for your life protection.

48. భక్తులకు కలుగు అపాయములనుండి బాబా వారిని రక్షించేవారు. సద్గురువును మనము ఆశ్రయించవలెను. బాబా వంటి సద్గురువు లభించుట మన అదృష్టము. వారిని ఆశ్రయించి, వారి లీలలను తెలుసుకొని జ్ఞానవంతుడవగుము. వారి లీలలనుంచి, జ్ఞానరత్నాలు, అమృత తుల్యమైనవి పొందుము నీకు మేలు జరుగును.

48. बाबा जैसे संत महात्मा लोग सर्वत्र नहीं मिलते। बाबा संयमी और सद्गुरु हैं। हम उनकी शरण में जाकर सुरक्षित जी सकते है, जीवन की असुविधाओं को दूर कर ज्ञानी और मानी बन सकते हैं।

48. Sai Baba is Pious Protector of us. He can save own interests. Pleasing quality of his glorious grace is worthwhile to be praised. Really it is our fortune that we have such Sadguru like Sai Baba. We can derive some diamonds of wisdom by the grace of Lord Sai Baba. Let us be able to get Sai's grace and blessings.

49. మౌనముగా వుండి సద్గురువును ఆశ్రయింపుము. బాబావారు వారి ఇష్టానుసారము నాచేత ఈవిధముగ వ్రాయించిరి. వారియందు అమృత తుల్యమైన ప్రేమతో నీవు వుండుము. నీ మనస్సును చెప్పుల మీద వుంచుట మాని, నీవు పూజించే గురు పాదముల మీద నీ మనస్సు లగ్నము చేయుము. శుభ ఫలితములు పొందెదవు.

49. बाब कहते कि हम विशुद्ध भावना से काम करते रहें, विक्लांत भावना से नहीं। दूसरों के प्रति ईर्ष्या, द्वेष छोडकर ईमानदारी से काम करें। हम सरल जीवन ही व्यतीत करें। बाबा को ही हम अपने सच्चे मार्गदर्शक मानलें। हमारी दृष्टि अपने चप्पल पर नहीं, बाबा की पवित्र चरणों पर रहे।

49. Take resort of Sai Baba. He is most bounteous and soft hearted person nearer to divine. You become worshipper of his sacred feet and become devotee forever of his divine personality. Be honest and trustworthy in your religious career.

50. ఇంద్రియములను వాటి పనిని వాటిని చేయనిమ్ము ప్రపంచములోని అందమును చూచుటలో తప్పులేదు. కాని వాటియందు మనస్సును చలించకుండా చూడుము. శాంతము వహించుము. నీలోనున్న దురాలోచనలనెడి గుఱ్ఱములకు కళ్ళెమును వేయుము. నీకు మంచి జరుగును.

50. यह जगत परिवर्तन शील है। यह जीवन चार दिनों का रैन बसेरा है। जहाँ तक बनता हो, हमें विवेकी और शांतिप्रिय बनकर इस पार्थिव जीवन का सद्विनियोग करना चाहिए। सदा बुराइयों से दूर भलाइयों के निकट जीना सीखलें तो बढिया रहेगा। बाबा की कृपा से ये सब आसानी से बन पाते है।

50. Let your senses do their duty. Let them be free on rightful path. There will be no wrong in seeing beauty of the nature given by God. But you should not go in that task beyond the control of your senses. Always be far from mischievous character and misdirections. Friends, be honest, not harmful to others. Then you will be nearer to your Lord Sai Baba as his beloved disciple.

51. సాయిబాబా భక్తులపాలిటి వెలుగు. ఆయన అజ్ఞానగ్రస్తులైన అభాగ్యులకు జ్ఞానమునిచ్చి భాగ్యవంతులుగా జీవించు మార్గాలను బోధించేవాడు, అజ్ఞానాన్ని అంధకారంగాను, జ్ఞానాన్ని వెలుతురుగాను స్వీకరించమని బోధించాడాయన.

51. साईबाबा हर बक्त हमें अज्ञान की गहराई से उभाडकर ज्ञान की ऊँचाई पर बिठाने की कोशिश करते थे। चूँकि मनुष्य बिना ज्ञानी बने अंधा ही माना जाता है। अज्ञान अंधकार है तो ज्ञान प्रकाश है। अज्ञानी अभागा है तो ज्ञानी बडभागी है।

51. This world is full of misery to ignorant man and full of Blis to a wiseman. The world is dark to a blind man and bright to one who has eyes. Sai advised us not to become eyeless, become wise.

52. సాయిబాబా సర్వోత్తమ తత్వజ్ఞుడు. ఆయన తత్వశాస్త్రంలో జీవించాడు. అందరివలె ఆయనకు తత్వశాస్త్రం బౌద్ధిక వ్యవసాయం కాదు, అది ఆయనకు ధార్మిక సాధన, మానవీయ సంస్కారం. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయనకది సంస్కారంగా అలవడిన జీవనమార్గం.

52. साईबाबा सर्वोत्तम संत दार्शनिक थे। आपकी बातों में नहीं, आपके जीवन में दर्शन जीवित रहता था। आपने दर्शन को जीवन के अनुकूल श्रेयो मार्ग पर मोड लिया था। दर्शन आप की दृष्टि में बौद्धिक व्यायाम नहीं, धर्म की साधना है।

52. Sai Baba was a greatest saint Philosopher. We merely talk Philosophy while Sri Baba actually lived in it. His Philosophy was the pursuit of wisdom, not merely on intellectual exercise. It is for his meditataion on spirit, a dedicated way of life.

53. బాబాగారి ప్రబోధానుసారం భక్తులమైన మనం ఎట్టి స్థితిలోను అసత్యం పలకరాదు. ఆయన సూత్రానుసారం మనకీ ప్రపంచాన్ని కట్టబెట్టు స్థితి సంభవించినా, లోభం వలన గాని, భయం వలన గాని మనం సత్యాన్ని విడనాడి అసత్యానికి పాల్పడరాదు.

53. बाबाजी के आशयानुसार हमें कभी किसी हालत में किसी तरह का झूठ न बोलना चाहिए। चाहे प्रतिफल के रुप में हमें अपार धन राशियाँ मिलने की संभावना हो, तोभी लोभी बन कर हमें असत्य का आश्रय न लेना चाहिए। यही बाबा का जीवन मार्ग है।

53. According to Baba's view, we should not speak untruth at all, even if we are offered a lot of gold or the whole world. We would also not be induced to lie out of happiness or fear. This is Baba's way to life.

54. సాయిబాబా నిష్కామ కర్మయోగి, స్వార్థ రహితుడు. ఆయన హద్దులెరుగని ప్రేమమూర్తి, నిరాడంబరుడు, ఉన్నత మనస్కుడు, నీతి నిజాయితీలతో నిండిన ఆదర్శ జీవితమాయనిది. ఆయన దైవత్వాన్ని స్ఫురింపజేయు పూర్ణపురుషుడు, మహితాత్ముడు.

54. साईबाबा निष्काम कर्म योगी, निस्वार्थी, निराडंबर और निरुपमान प्रेमादर्शी थे। उनका आदर्श व्यक्तित्व मान एवं ईमान से भरा रहता था। दिव्यत्व से परिपूर्ण पूर्ण पुरुष और महान आत्मा रहे।

54. Sai Baba was Nishkama Karmayogi. He laboured dispassionately without attachment to results. He was a man of boundless love and compassion. He was an exemplar of austere living and high thinking, virtuous in his life and work. He was a formost God man - a Purna Purusha and an Avatara Purusha.

55. మనిషి క్లిష్ట పరిస్థితులలో తన సర్వస్వం కోల్పోయి, యితరుల నుండి సహాయ సహకారాలు లభించక బాధలలో మునిగియున్నప్పుడు సాయిబాబా గారిని నిండు మనస్సుతో ప్రార్థిస్తే ఉదార మనస్కుడైన బాబా భక్తుని మొర ఆలకించి అతనికి కావలసిన ధైర్యం చెప్పి తక్షణం తన సహాయాన్నందజేస్తాడు. మన పురాణాల్లో గజేంద్రునికి, ద్రౌపదికి భగవంతుడు తోడ్పడినట్లే భక్తునికి బాబా తోడ్పాటుంటుంది.

55. मनुष्य जब प्रतिकूल परिस्थितियों में कभी कष्टों और बाधाओं में पुँस जाता है, अपना सर्वस्व खोकर वह दीन बन जाता है और वह बाबा को पुकारता है, बाबा से प्रार्थना करता है। ऐसी स्थिति में बाबा अवश्य आकर उसे दुस्थिति से बचाता है जैसे हिन्दु पुराणों में भगवान ने गजेन्द्र और द्रौपदी को बचाया था।

55. When the man immensely plunges into the troubles and hardships in his life, when he is helplessly deprived of Power and Porperties, and in such miserable conditions when he prays helplessly and wholeheartedly for Sai Baba like Gajendra and Droupadi in Indian Puranas, the Sai Baba comes generously on Scene and noble heartedly helps him.

56. సద్గురువు పాదాలమీద తలను వాల్చి ఏభక్తుడైతే సర్వశ్యశరణాగతి వేడెదరో వారు రక్షించబడెదరు. మీరందరూ బాబా పాదాలను ఆశ్రయించండి. మీ కుటుంబ సభ్యులందరికీ బాబావారి ఆశీస్సులు.

56. यकीन करो, जो कोई व्यक्ति विश्वस्त होकर श्री बाबा के दिव्य चरणों का आश्रय लेता है, वह अवश्य रक्षा पाता है। तुम भी सपरिवार श्री साईनाथ का अश्रय पालो, उस सिरजनहार की रहमत का लाभ करो। ... सब को दुआएँ बाबा की।

56. Whoever, obediently bowing on Baba's sacred feet, makes request for his grace, he can be protected by the Lord Baba in all ways. Friends, trust all these trustful things. Baba's blessings to all of you.

May all be healthy	*May all be happy*
May all be honest	*May all be peaceful*
May all be noble	*May all be cheerful*
May all be trustful	*May all be Bountiful*

సర్వే జనాః సుఖినోభవంతు
సాయిరాం సాయిరాం సాయిరాం
ఓం సాయి శ్రీ సాయి జయ జయ సాయి

శ్రీ సాయినాథుని ఏకాదశ సూత్రములు

1) షిరిడీ ప్రవేశమే సర్వదుఃఖ పరిహారము.

2) ఆర్తులైననేమి, నిరుపేదలైననేమి ద్వారకామాయి ప్రవేశమొనరించినంతనే సుఖసంపదలు పొందగలరు.

3) ఈ భౌతిక దేహానంతరము సైతము నేనప్రమత్తుడనే.

4) నా భక్తులకు రక్షణ నా సమాధినుండియే వెలువడుచుండును.

5) నా సమాధి నుండియే నేను సర్వకార్యములను నిర్వహింతును.

6) నా సమాధినుండియే నా మనుష్య శరీరము మాట్లాడును.

7) నన్నాశ్రయించిన వారిని, నన్ను శరణుజొచ్చిన వారిని రక్షించుటయే నా కర్తవ్యము.

8) నా యందెవరికి దృష్టియో, వారియందే నా కటాక్షము.

9) మీ భారములను నాపై బడవేయుడు, నేను మోసెదను.

10) నా సహాయమునుగాని, నా సలహాను గాని, కోరిన తక్షణమే యొసంగ సంసిద్ధుడను.

11) నా భక్తుల యింట 'లేమి' యను శబ్దమే పొడసూపదు.

ఓం శాంతిః శాంతిః శాంతిః

âeSÙàeÍ -ò ,øuÚlàUãê˜ãeÌãeü

1) तुम्हारेलिए शिर्डी जाना और साई के दर्शन करना बडा मंगलप्रद होगा।

2) तुम दीन-दुखी अथवा भलेही गरीब हो, द्वारकामाई के दर्शन से तुम्हारा बडा लाभ होगा।

3) इस देहान्त के बाद भी मैं अपने भक्तों की इच्छाओं का ख्याल करता रहूँगा।

4) याद रखो, मेरी समाधि की तरफ से ही साई भक्तों की रक्षा हो ती-रहेगी।

5) अपनी कब्रस्थली के भीतर से मैं लोक जीवन संबंधी अपने काम-काज संभालता रहूँगा।

6) यकीन करो, अवसर पडने पर अपनी कब्रस्थली से ही मेरा मनुष्य शरीर बोलता रहेगा।

7) जो व्यक्ति विश्वासी बनकर मेरी शरण में आजायगा, उसकी रक्षा का भार लेना मै अपना फर्ज मानता हूँ।

8) इस देहान्त के बाद भी, मेरे अनन्य भक्तों की देखरेख करने का काम मेरा ही होगा।

9) ईमान से साईनाथ की चरण सेवा करो, इस दुनियाई दुख दर्दों से त्राण पाओ।

10) मेरी समाधि की तरफ से मेरे भक्तों को हर प्रकार की मदद हर वक्त मिलती रहेगी।

11) मेरा यह मक्सद है, साई भक्तों के घरेलू जीवन कभी अभावग्रस्त न बनें, वे सुख सुविधाओं से पूर्ण हों।

ELEVEN DECLARATIONS OF SAI BABA

1) The entrance into Shirdi is one happiest occasion for you by which you will be saved from all troubles in your life.

2) You may be poor or needy, by coming to Shirdi you can obtain pleasures and propspects.

3) After the end of this physical body also, I shall be available for your interests and intentions.

4) My bigots will derive their full protection towards my grave, the Burial ground of mine.

5) I shall be holding all the works to be done from my grave.

6) I shall speak towards my body from the Burial ground of mine.

7) I think it my duty alone to save the devotees who will come to my shelter and who will ask me for their wellbeing.

8) These persons will get my gracious favour whose devotional attention will be always available to me.

9) Leave for me all the troubles and grievances you feel in your life, I shall obligingly sustain all these on my shoulders.

10) Whenever you want any help and hope from me, I shall be present at once to fulfil it.

11) This is my motive, there should be no any kind of scarcity in the domestic life of my devotees.


ఇది సద్గురు పాదం
ఇది శ్రీగురు పాదం!



శ్రీ సాయినాధుని ప్రార్ధన

ప్రతి గ్రామ సముద్భూతం
ద్వారకామాయి వాసినం
భక్తాభీష్టప్రదం వందే
సాయినాధం నమామ్యహం !

శ్లో॥ శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయే త్సర్వ విఘ్నోప శాంతయే

ఇట్లని గణనాధుని ధ్యానించి పసుపుతో గణనాధుని చేసి ఆకునందుంచుకొని నమస్కరించవలెను.

శ్రీ సాయి అష్టోత్తర శతనామావళి

ఓం శ్రీసాయినాథాయనమః
ఓం లక్ష్మీనారాయణాయనమః
ఓం కృష్ణరామశివమారుత్యాదిరూపాయ నమః
ఓం శేషశాయినేనమః
ఓం గోదావరీతట షిర్డీవాసినేనమః
ఓం భక్తాహృదాలయాయనమః
ఓం సర్వహృన్ని లయాయనమః
ఓం భూతావాసాయనమః
ఓం భూతభవిష్యద్భావ వర్జితాయనమః
ఓం కాలాతీతాయనమః
ఓం కాలాయనమః
ఓం కాలకాలాయనమః
ఓం కాలదర్పదమనాయనమః
ఓం మృత్యుంజయాయనమః
ఓం అమర్త్యాయనమః
ఓం మర్త్యా భయప్రదాయనమః
ఓం జీవాధారాయనమః
ఓం సర్వాధారయనమః
ఓం భక్తావన సమర్థాయనమః
ఓం భక్తావన ప్రతిజ్ఞాయనమః
ఓం అన్నవస్త్రధాయనమః
ఓం ఆరోగ్య క్షేమదాయనమః
ఓం ధనమాంగల్య ప్రదాయనమః
ఓం బుద్ధిసిద్ధి ప్రదాయనమః
ఓం పుత్ర మిత్ర కళత్ర బంధుదాయనమః
ఓం యోగ క్షేమ వహాయనమః
ఓం ఆపద్బాంధవాయ నమః

ఓం మార్గబంధవేనమః
ఓం భుక్తి ముక్తి స్వర్గాపవర్గదాయనమః
ఓం ప్రియాయనమః
ఓం ప్రీతి వర్ధనాయనమః
ఓం అంతర్యామినేనమః
ఓం సచ్చిదాత్మనేనమః
ఓం నిత్యానందాయనమః
ఓం పరమసుఖదాయనమః
ఓం పరమేశ్వరాయనమః
ఓం పరబ్రహ్మణేనమః
ఓం పరమాత్మనేనమః
ఓం జ్ఞానస్వరూపిణేనమః
ఓం జగతః పిత్రేనమః
ఓం భక్తానాం మాతృ దాతృ
పితా మహాయనమః
ఓం భక్తా భయప్రదాయనమః
ఓం భక్తా పరాధీనాయనమః
ఓం భక్తానుగ్రహ కరాయనమః
ఓం శరణాగత వత్సలాయనమః
ఓం భక్తి శక్తి ప్రదాయనమః
ఓం జ్ఞానవైరాగ్య ప్రదాయనమః
ఓం ప్రేమప్రదాయనమః
ఓం సంక్షయహృదయ దౌర్భల్యపాపకర్మ
వాసనాక్షయ కరాయనమః
ఓం హృదయగ్రంధి భేదకాయనమః
ఓం కర్మ ధ్వంసీనేనమః
ఓం శుద్ధసత్వ స్థితాయనమః

ఓం గుణాతీతా గుణాత్మనేనమః
ఓం అనంతకల్యాణ గుణాయనమః
ఓం అమిత పరాక్రమాయనమః
ఓం జయినేనమః
ఓం దుర్ధర్షాక్షోభ్యాయనమః
ఓం అపరాజితాయనమః
ఓం త్రిలోకేషు అవిఘాత గతయే నమః
ఓం అశక్య రహితాయనమః
ఓం సర్వశక్తి మూర్తయేనమః
ఓం సురూప సుందరాయనమః
ఓం సులోచనాయనమః
ఓం బహురూప విశ్వమూర్తయేనమః
ఓం అరూపావ్యక్తాయనమః
ఓం అచింత్యాయనమః
ఓం సూక్ష్మాయనమః
ఓం సర్వాంతర్యామిణేనమః
ఓం మనోవాగతీతాయనమః
ఓం ప్రేమమూర్తయేనమః
ఓం సులభదుర్లభాయనమః
ఓం అసహాయ సహాయాయనమః
ఓం అనాథనాథ దీనబాంధవేనమః
ఓం సర్వభార భృతేనమః
ఓం అకార్మానేక కర్మసుకర్మిణేనమః
ఓం పుణ్యశ్రవణ కీర్తనాయనమః
ఓం తీర్థాయనమః
ఓం వాసుదేవాయనమః
ఓం సతాంగతయేనమః
ఓం సత్పరాయణాయనమః
ఓం లోకనాథాయనమః

ఓం పావనానఘాయనమః
ఓం అమృతాంశవేనమః
ఓం భాస్కర ప్రభాయనమః
ఓం బ్రహ్మచర్య తపశ్చర్యాది
సువ్రతాయనమః
ఓం సత్యధర్మ పరాయణాయనమః
ఓం సిద్ధేశ్వరాయనమః
ఓం సిద్ధ సంకల్పాయనమః
ఓం యోగేశ్వరాయనమః
ఓం భగవతేనమః
ఓం భగవత్సలాయనమః
ఓం సత్పురుషాయనమః
ఓం పురుషోత్తమాయనమః
ఓం సత్యతత్త్వ బోధకాయనమః
ఓం కామాదిషడ్వైరి ధ్వంసినేనమః
ఓం అభేదానందాను భప్రదాయనమః
ఓం సమసర్వమత సమ్మతాయనమః
ఓం శ్రీదక్షిణా మూర్తయేనమః
ఓం శ్రీవేంకటేశ రమణాయనమః
ఓం అద్భుతానంత చర్యాయనమః
ఓం ప్రపన్నార్తి హరాయనమః
ఓం సంసార సర్వదుఃఖ క్షయకరాయనమః
ఓం సర్వవిత్సర్వతో ముఖాయనమః
ఓం సర్వాంతర్బహిస్థితాయనమః
ఓం సర్వమంగళకరాయనమః
ఓం సర్వాభీష్ట ప్రదాయనమః
ఓం సమరస సన్మార్గ స్థాపనాయననమః
ఓం సమర్థ సద్గురు శ్రీ సాయినాథాయ నమః

శ్రీ సాయినాథ అష్టోత్తర శతనామావళి సమాప్తం

ఓం శ్రీ మహాగణపతయే నమః

ఓం శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వవిఘ్నోప శాంతయే
ఓం అగజానన పద్మార్కం గజానన మహర్నిశం
అనేకదంతం భక్తానాం ఏకదంత ముపాస్మహే
ఓం వక్రతుండం మహాకాయం కోటి సూర్యసమప్రభం
అవిఘ్నం కురుమేదేవా సర్వకార్యేషు సర్వదా
ఓం యం బ్రహ్మవేదాంత విదో వదంతి
పరం ప్రధానం పురుషం తథా న్యే
విశ్వోద్గతేః కారణమీశ్వరం వా
తస్మై నమో విఘ్న వినాయకాయ!
ఓం మూషికవాహన ! మోదకహస్త !
చామరకర్ణ ! విలంబితసూత్ర !
వామనరూప ! మహేశ్వర పుత్ర !
విఘ్న వినాయకపాద ! నమస్తే !!
ఓం గజాననం భూతగణాధి సేవితం
కపిత్థ జంబూఫల సార భక్షితమ్
ఉమాసుతం శోకవినాశకారణం
నమామి విఘ్నేశ్వర పాదపంకజమ్
ఓం గణపతిర్ విఘ్న రాజో లంబతుండో గజాననః ।
ద్వైమాతురశ్చ హేరంబ ఏకదంతో గణాధిపః ॥
వినాయక శ్చారుకర్ణః పశుపాలో భవాత్మజః ॥
ద్వాదశైతానినామానిప్రాతరుత్థాయ యఃపఠేత్ ॥
విశ్వం తస్య భవే ద్వశ్యం నచ విఘ్నం భవేత్ క్వచిత్ ॥

శ్రీ సాయినాధ స్తుతిః

ఓం నమో భగవతే శ్రీసాయినాధాయ
నిత్యసత్య స్వరూపాయ
సద్ధర్మ సంరక్షణాయ
దారిద్ర్య దుఃఖ భయ భంజనాయ
శాంతసాంతాది గమ్యాయ
సాధు సమ్మత హితాయ
సద్భక్త సంరక్షకాయ
సర్వాంతర్యామినే
చతుర్దశ భువనాధిపతయే
సర్వదేవ శరణ్యాయ
నాదబిందు కళారూపాయ
శ్రీషిర్డీశ్వరాయ
నమస్తే నమస్తే నమస్తే నమః

శ్రీ సాయిబాబా స్తోత్రం

ఓం నమస్తే సాయిబాబాయ । నమస్తే బ్రహ్మచారిణే
నమస్తే విశ్వరూపాయ । జగదీశాయతే నమః
ఓం అవ్యాజ కరుణామూర్తిం । అవాగ్మాన సగోచరం
అభీష్టఫలదాతారం । సాయినాధం నమోస్తుతే ।
ఓం సిద్ధయోగిస్వరూపాయ । సర్వకామ్యార్ధ సిద్ధయే
షిర్డీక్షేత్ర నివాసాయ । సాయిబాబాయతే నమః
ఓం ఛేదీకృత మనఃక్లేశం । ఛేదితాఖిల పాతకం
ఛేదితార్తిం సాయినాధం । ఛేదంచ మమబంధనం
ఓం ఆయురారోగ్యదాతారం । ఆర్తత్రాణ పరాయణం
ఆపన్నాశ్రిత సంరక్షం । సాయినాధం నమోస్తుతే.

శ్రీ సాయి దేవస్తుతి ః

ఓం నమః పరమతత్త్వాయ శాశ్వతాయ మహాత్మనే

షిరిడి గ్రామ వాసాయ, సాయినాధాయతే నమః

ఓం విశ్వరూపాయ, విశ్వాయ, విశ్వాధారాయ తేజసే

సర్వధర్మ విలాసాయ, సాయినాధాయతే నమః

ఓం అవ్యయాయ, విశేషాయ, సచ్చిదానంద రూపిణే

శాంతాయ, పరిపూర్ణాయ, సాయినాధాయతే నమః

ఓం నిర్వికల్పాయ దాంతాయ పూజ్యాయ పరమేష్టినే

పూర్ణ బ్రహ్మావతారాయ, సాయినాధాయతే నమః

ఓం సుగుణాయ, నిరీహాయ, కమనీయ స్వరూపిణే

బక్తబృందైకవంద్యాయ, సాయినాధాయతే నమః

ఓం ఆజానుబాహుం, నిజభక్తపాలకం

పాషాణవాసం, విమలం, కృపాఘనం

సర్వోత్తమం, శ్రీ షిరిడి నివాసం

శ్రీ సాయినాధం సద్గురు చరణం ప్రపద్యే.

శ్రీ సాయినాధ దండకము - 1

శ్రీ సాయిదేవా సదా షిర్డివాసా నినుం గొల్వగా లేరు
బ్రహ్మాదు లేయన్న నేనెంతవాడన్ ? జగంబెల్ల నీ
వల్లనే పుట్టిగిట్టుం గదా । నీ మహత్వంబుచే సర్వరో
గాదులున్ సర్వకష్టాదులున్ సర్వరాగాదులున్ తీరవే ।
సాయి నిన్నవ్యయానంద సంధాయి వంచున్ సమస్తంబు నీవే
యటంచున్ మనంబందు నిన్నున్ ఘనంబొప్పగా గొల్తు
నీమూర్తి సూర్యుండు నీ రూపు సోముండున్ నీవే
త్రిమూర్త్యాత్మకంబైన తేజంబుగాదా । మహాత్మా । భవత్
భక్తులన్ గావగా నీవు యీ లోకమందున్న షిర్డీపురం
బందు శ్రీ సాయి నామంబుతో భక్తలోకాళి పాలింపగా నీవు వేంచేసితివయ్యా।
మహాత్మా । మానవుల్ నిన్ను యే వేళయందైన యే కష్టమందైన (ఓం శ్రీ)
సాయిరాం (ఓం శ్రీ) సాయిరాం (ఓం శ్రీ) సాయిరాం (ఓం శ్రీ) సాయిరాం
(ఓం శ్రీ) సాయిరాం యంచు పెన్భక్తి తోడన్ మనస్ఫూర్తిగా గొల్తురో వారి
నత్యంత కారుణ్య దృష్టిన్ విలోకించి కాపాడు భారంబు నీదే గదయ్యా ।
నమో సాయిదేవా । నమో దివ్యబాబా నమస్తే । నమస్తే । నమస్తే । నమ ః

శ్రీ సాయినాధ దండకము - 2

శ్రీ సాయిబాబా । అసామాన్య దైవాంశభూత । సర్వమహాతా స్వతంత్రాది లీలా ప్రసిద్ధిన్ భవద్దివ్య చారిత్ర మత్యద్భుతంబై విరాజిల్లు గాదే । ప్రజా సేవయే ముఖ్య సూత్రంబుగా గొన్న మీ జీవితంబెన్న నాబోటి కించిజ్ఞు డేపాటి సామర్థ్యవంతుడగున్ దేవ । మీ శిష్యబృందంబు భక్తిన్ సదా మిమ్ము మీ చర్యలం గూర్చి గావించుచున్నట్టి సంకీర్తనల్ గొంత విన్నంత మాత్రాన లోలోన నుప్పొంగు నానంద మెంతేని; ఓ ధర్మ సంస్థాపనాచార్య । ఈ వేకబీరంచు, శ్రీరామచంద్రుండ వీవే యటంచున్ వచింపంగ నజ్ఞానమున్ బాపి సర్వంబు తానయ్యె బ్రహ్మస్వరూపంబె యౌ వేఱు కాదంచు వేదాంతసారంబు బోధించి మా కామితార్ధంబు లీడేర్చి వైషమ్యబుద్ధిన్ దొలంగించి, సౌభ్రాతృభావంబు సర్వత్ర పెంపొంద నాదర్శమైయుండ జూపించి, కాపాడుచున్నట్టి కారుణ్యమూర్తీ। విమర్శింపగా జాతిబేధంబు మీయందు నావంతయున్ లేదు ; మీ జన్మవృత్తాంతమెల్లన్ నిగూఢంబుగా నుండ, మిమ్మున్ ముసల్మానులున్ హిందువుల్ గూడ యత్యంత విశ్వాసపూర్వంబుగా గొల్చుచున్నారహో । మీ నివాస స్థలిన్ నిత్య పూజా విధానంబు లేవేళ సాగించు మీ యాశ్రితుల్ దాని శ్రీద్వారకామాయి నామాంకితంబై చెలంగున్ మఱచ్చోట బృందావనం బొందు దృగ్గోచరంబై విరాజిల్లు ; సంతాన లాభంబునన్ వంధ్య, ఆరోగ్య భాగ్యంబునన్ రోగి, ఆధ్యాత్మ విద్యాను సంగంబునన్ భోగి, యైశ్వర్య సంప్రాప్తించే జోగి, మీ దీవనల్ పొంది ధన్యాత్ములైరంట ! మీ సత్యశుద్ధాంతరంగ ప్రభావంబునన్ గాదె షిర్డీ పవిత్ర స్థలం బౌట సంకల్ప సిద్ధుండవై రాజయోగీ । విభూతిన్ ప్రసాదించి భక్తాళి దుఃఖంబులన్ ద్రుంచినావంట; ఎన్నెన్నో ప్రత్యక్ష దృష్టాంతముల్ గ్రంథ రూపంబునన్ గ్రాలుదేశాన ! ఓ దీనబంధూ । దయాసింధు । ఓ సాయినాధా । నమస్తే ! నమస్తే ! నమస్తే ! నమః

శ్రీ సాయినాథ దండకము - 3

ఓ మన్మహాదేవ ! శ్రీ సాయిదేవ ! కృపా సాగరా ! భక్త మందార ! దత్తావతారా। దొరా। నీకివే మనఃపూర్వకంబైన జోహారులర్పించుచున్నాను. గైకొమ్ము తండ్రీ ! మరేమిచ్చి సంతృప్తి గావింతు నా పాపజన్మంబు నీకున్ శ్రుతంబే గదా। యింక నేజెప్పుకోనేల ? స్వామీ మదార్తిన్ కడున్ ప్రేమ తోడన్ విచారింపవే, ముందుగా నాదు పాపంబులన్ పాపకర్మంబులన్ బాపి నన్నున్ బునీతంబు గావించి మాకున్ భవద్దివ్య నామామృతాస్వానంబున్ బోనర్పన్ వరంబు ప్రసాదించి, నిన్నెల్లకాలమ్ము నైర్మల్యమౌ భక్తి ధ్యానింపగా జేయు శారీరకారోగ్యముల్ కల్గునట్లున్, సదా నీదు సేవా నిమగ్నుండనై నీ కృపా పాత్రతన్ మించగా నీ కటాక్షంబు కాంక్షించునట్లున్ సుఖ శ్రీయుతంబై మహానంద సంధాయకంబై విరాజిల్లునట్లున్ తుదిన్ నాదు జీవాత్మా నీ ఆత్మ తేజంబునం దైక్యమున్ జెందునట్లున్ కటాక్షించి రక్షింపుమో భక్త కల్పద్రుమా ।త్రిమూర్త్యాత్మకంబైన సాధు స్వరూపా విరూపాహరీ । సాధులోకైక చింతామణీ । సాయినాధా । నమస్తే । నమస్తే । నమస్తే । నమః ॥

ప్రార్థన

ఓ పూజ్యప్రభూ, కరుణా సముద్రా ! ప్రేమమయా ! నీకు నమస్కృతులు, సాష్టాంగ ప్రణామములు. నీవు సచ్చిదానందుడవు, సర్వవ్యాపివి, సర్వ శక్తిమయుడవు, సర్వజ్ఞుడవు, సకలజీవ హృదయాంతర్వాసివి.

కరుణార్ద్ర హృదయము, సమదృష్టి, స్థిర చిత్తము, శ్రద్ధ, భక్తి, విజ్ఞానములను ప్రసాదించుము. ప్రలోభములనరికట్టి, చిత్తవృత్తులను నిరోధించుటకు వలయు, ఆధ్యాత్మిక శక్తిని మా కనుగ్రహింపుము. కామ, క్రోధ, లోభ, ద్వేష, దురహంకారాదుల నుండి మమ్ము తప్పింపుము.

దైవీ సంపదతో మా హృదయములను నింపుము. ఈ నామ రూపము లన్నింటి యందును నిన్నే దర్శింతుము గాక.

ఈ నామ రూపములన్నింటిద్వారా నిన్నే సేవింతుముగాక. ఎల్లవేళల నిన్ను స్మరించుచుందుము గాక.

నీ మహిమల నెల్లప్పుడు కొనియాడుచుందుము గాక.

నీ నామము నిరంతరము మా జిహ్వాగ్రములందుండు గాక.

నీ యందే మేము శాశ్వతముగా వసింతుము గాక.

ఓం శ్రీ షిరిడి సాయిబాబాయ నమః సకల దేవతా స్వరూపుడు సాయి

శ్రీ సాయిచాలీసా

షిరిడివాసా సాయిప్రభో - జగతికి మూలం నీవె ప్రభో
దత్తదిగంబర అవతారం - నీలో సృష్టి వ్యవహారం
త్రిమూర్తి రూపా ఓసాయి - కరుణించి కాపాడోయి
దరిశనమీయగ రావయ్యా - ముక్తికి మార్గం చూపుమయా ॥షిరిడీ॥

కఫినీ వస్త్రము ధరియించి - భుజముకు జోలి తగిలించి
నింబ వృక్షపు ఛాయలో - ఫకీరు వేషపు ధారణలో
కలియుగ మందున వెలిశితివి - త్యాగం, సహనం నేర్పితివి
షిరిడీ గ్రామం నీ వాసం - భక్తుల మదిలో నీ రూపం ॥షిరిడీ॥

చాంద్ పాటిల్ ను కలుసుకొని - అతని బాధలు తెలుసుకొని
గుర్రము జాడ తెలిపితివి - పాటిల్ బాధను తీర్చితివి
నీవుపయోగించిన జలముతో - వెలిగించావు జ్యోతులను
అచ్చెరువొందెను ఆ గ్రామం - చూసీ వింతైనా దృశ్యం ॥షిరిడీ॥

బాయిజా చేసెను నీసేవ - ప్రతిఫలమిచ్చా వో దేవా
నీ ఆయువును బదులిచ్చి - తాత్యాను నీవు బ్రతికించి
పశు పక్షులను ప్రేమించి - ప్రేమతో వాటిని లాలించి
జీవుల పైన మమకారం - చిత్రమయా నీ వ్యవహారం ॥షిరిడీ॥

నీ ద్వారములో నిలిచితిని - నిన్నే నిత్యము కొలిచితిని
అభయమునిచ్చి బ్రోవుమయా - ఓ షిరిడిసా దయామయా
ధన్యము ద్వారక ఓ మాయీ - నీలో నిలిచెను శ్రీ సాయి
నీ ధుని మంటల వేడిమికి - పాపము పోవును తాకిడికి ॥షిరిడీ॥

ప్రళయకాలము ఆపితివి - భక్తులను నీవు బ్రోచితివి
చేసి మహామారి నాశం - కాపాడీ షిరిడీ గ్రామం
అగ్నిహోత్రి శాస్త్రికి - లీలా మహాత్మ్యం చూపించి
శ్యామాను బ్రతికించితివి - పాము విషము తొలగించితివి ॥షిరిడీ॥

భక్త భీమాజీకి క్షయరోగం - నశియించె అతని సహనం
ఊదీ వైద్యం చేశావు - వ్యాధిని మాయం చేశావు
కాకాజీకి ఓ సాయీ - విఠ్ఠల దర్శన మిచ్చితివి
దామూకిచ్చి సంతానం - కలిగించితివి సంతోషం ॥షిరిడీ॥

కరుణా సింధూ కరుణించు - మాపై కరుణా కురిపించు
సర్వం నీకే అర్పితము - పెంచుము భక్తిభావమును
ముస్లిమనుకొని నిను మేఘా - తెలుసుకొని ఆతని బాధ
దాల్చి శివశంకరరూపం - ఇచ్చావయ్యా దర్శనము ॥షిరిడీ॥

డాక్టరుకు నీవు రామునిగా - బల్వంతుకు శ్రీ దత్తునిగా
నిమోనుకరుకు మారుతిగా - చిందంబరకు శ్రీ గణపతిగా
మార్తాండ్కు ఖండోబాగా - గణూకు సత్యదేవునిగా
నరసింహస్వామిగ జోషికి - దరిశనమిచ్చిన శ్రీ సాయి ॥షిరిడీ॥

రేయి పగలూ నీ ధ్యానం - నిత్యం నీ లీలా పఠనం
భక్తితో చేయండీ ధ్యానం - లభించును ముక్తికి మార్గం
పదకొండూ నీ వచనాలు - బాబా మాకవి వేదాలు
శరణని వచ్చిన భక్తులను - కరుణించి నీవు బ్రోచితివి ॥షిరిడీ॥

అందరిలోన నీ రూపం - నీ మహిమా అతిశక్తిమయం
ఓ సాయి మేము మూఢులము - ఒసగుమయా నీవు జ్ఞానమును
సృష్టికి నీవేనయ మూలం - సాయీ మేము సేవకులం
సాయీ నామము తలచెదము - నిత్యము సాయిని కొలిచెదము ॥షిరిడీ॥

భక్తిభావన తెలుసుకుని - సాయిని మదిలో నిలుపుకొని
చిత్తముతో సాయీ ధ్యానం - చెయ్యండీ ప్రతినిత్యం
బాబాకాల్చిన ధుని ఊది - నివారించును అది వ్యాధి
సమాధి నుండి శ్రీ సాయి - భక్తులను కాపాడునోయి ॥షిరిడీ॥


మన ప్రశ్నలకు జవాబులు - తెలుపును సాయీ చరితములు
వినండి లేక చదవండి - సాయి సత్యం చూడండి
సత్సంగమమును చేయండి - సాయీ స్వప్నము పొందండి
బేధభావమును మానండి - సాయీ మన సద్గురువండి ॥షిరిడీ॥

వందనమయ్యా పరమేశా - ఆపద్బాంధవ సాయీశా
మా పాపములు కడతేర్చు - మా మది కోరిక నెరవేర్చు
కరుణామూర్తి ఓ సాయీ - కరుణతో మము దరిచేర్చోయి
మా మనస్సే నీ మందిరము - మా పలుకులే నీకు నైవేద్యం ॥షిరిడీ॥

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ్ మహరాజ్‌కి జై

ఓం శాంతి శాంతి ః

అందరి దైవము ఒక్కడే





శ్రీ షిర్డీ సాయిబాబా ధ్యాన మందిరము

స్టేట్ బ్యాంక్ కాలని, సర్కార్ తోట,
చిలకలపూడి, మచిలీపట్నం - 2 ఆం. ప్ర.

ఫోన్స్ : 08672 - 251982(గుడి), 250531(ఇల్లు)